క్లుప్తంగా

నిర్విఘ్నంగా కొనసాగుతున్న అయ్యప్పల అన్నదానం

అచ్చంపేట: స్థానిక హరిహర క్షేత్రంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి దేవాలయ ప్రాంగణంలో అచ్చమ్మ పేరంటాళ్ల మ్మతల్లి అన్నదాన సేవ సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాస ప్రారంభం నుంచి అయ్యప్పల అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. దాతల ద్వారా సేకరించిన విరాళాలతో రోజుకు 500 మందికి తగ్గకుండా భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల నుంచి గంటపాటు అయ్యప్ప ఘోషతో దేవాలయ ప్రాంగణం మారు మోగుతోంది. ప్రతి ఏడాది లాగానే ఈ సారి కూడా 41రోజులపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు చెప్పారు.

విద్యా ప్రణాళికలు రూపొందించాలి

ఎంఈవో నరసింహారావు



అచ్చంపేట: 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా ప్రణాళికలు రూపొందించాలని ఎంఈవో నరసింహారావు మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో మంగళవారం జరిగిన ఒక్కరోజు శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసుతుల కల్పన, అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణనిచ్చారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించి హాజరు శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికలతో పాటు, యూనిట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ, వాటి నిర్వహణ వంటి నివేదికలను తయారు చేయవలసి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు, డీఆర్పీలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా సవరణపై నిర్లక్ష్యం వీడాలి

సత్తెనపల్లి: ఓటరు జాబితా సవరణలో బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్యం వీడాలని తహసీల్దార్ ఎస్ సురేష్ అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని బీఎల్‌వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు ముసాయిదా జాబితా–2024 జనవరిలో విడుదల చేయడం జరుగుతుందని, బీఎల్‌వోలు తమ వద్దకు వచ్చిన అన్ని రకాల ఫిర్యాదులు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. 18 ఏళ్లు నిండినవారు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా బూతుల వారీగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌పై రివ్యూ నిర్వహించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ బోస్‌బాబు, బీఎల్వోలు, తదితరులు ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ



క్రోసూరు: రాష్ట్రస్థాయిలో అండర్ 14 విభాగం బాలబాలికల సాఫ్ట్ బాల్ పోటీల్లో క్రోసూరు సెయింట్ ఆన్స్ బాలికలు తృతీయ స్థానం సాధించారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌బాల్ పోటీలు పెదకాకాని మండలంలోని వెనికగండ్ల వేమన జెడ్పీపాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో రీనా సిగ్మా ఫ్లారెన్స్, (8 వ తరగతి), దీవెన ఏంజల్(ఏడవ తరగతి) రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయస్థానం సాధించారని పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ మేరీ మంగళవారం తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందటాన్ని పాఠశాల హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు మక్కెన వెంకట్రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆటోమొబైల్‌షాపు ఖాళీ చేయించి పెన్షనర్లకు న్యాయం జరిగేలా చూస్తా

సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎన్ రాజకుమారి

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ గదుల్లోని ఆటోమొబైల్ షాపును ఖాళీ చేయించి పెన్షనర్లకు న్యాయం జరిగేలా చూస్తానని సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎస్ రాజకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆందోళన కార్యక్రమం మంగళవారం ఏడో రోజుకు చేరింది. అక్రమంగా అద్దెకు ఉంటున్న పయనీర్ ఆటోమొబైల్ షాపును వెంటనే ఖాళీ చేయించేందుకు అధికారులు జోక్యం చేసుకోవాలని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆర్డీవో రాజకుమారిని కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేసన్ గదుల్లో ప్రైవేటు వ్యక్తి వ్యాపారం చేయజాలరని, తక్షణమే ఖాళీ చేయించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ సురేష్‌కు, డీఎస్పీ ఆదినారాయణకు నివేదికలు పంపాల్సిందిగా కార్యాలయ ఏవోను ఆదే శించారు.

పేదల ఆశాకిరణం సీఎం జగన్

ఆవులవారిపాలెం, అనంతవరం గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



ఆవులవారిపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసిన పార్టీ నాయకులు

క్రోసూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే పేదల సంక్షేమం కోసం వెనకాడకుండా కృషి చేస్తారని ఎంపీపీ పి.కోటయ్య అన్నారు. మండలంలోని ఆవులవారిపాలెంలో సోమవారం రాత్రి వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పల్లెనిద్ర చేపట్టారు. కార్యక్రమానికి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు అధ్యక్షత వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి సంక్షేమఫలాలు, అభివృద్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్, మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ రహీం, గ్రామ ఉప సర్పంచ్ పారెడ్డి వెంకటనాగిరెడ్డి, పెరికపాడు సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ నాగేశ్వరరావునాయక్, రమణనాయక్, రమేష్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

అనంతవరంలో..

సీఎం జగన్ పాలనలో ప్రజలందరు సుభిక్షంగా ఉంటారని, ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి అవినీతికి ఆస్కారం లేని పాలన అందిస్తున్న సంగతి అందరికీ తెలుసునని జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్ అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో మంగళవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, సంక్షేమఫలాలు, అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కంచారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు, ఎంపీపీ పి.కోటయ్య, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి, కాల్వపల్లి భాస్కరరెడ్డి, సురేంద్రరెడ్డి, మాధవరెడ్డి, కుంభారాములు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

దమ్మాలపాడులో...

దమ్మాలపాడు(ముప్పాళ్ళ): మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు పాల్గొని రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలో వివరించారు. ముందుగా గ్రామ సచివాలయంలో మండలస్థాయి అధికారులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో బస చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంజేఎం రామలింగారెడ్డి, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, నాయకులు కళ్ళం కోటిరెడ్డి, శిరిగిరి గోపాలరావు, శివారెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల బీసీ సెల్ కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చావా రమేష్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్

బడుగు బలహీన వర్గాల ఉన్నతికి మళ్లీ జగనే రావాలి

రాజుపాలెం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నా, రాజకీయంగా ఎదగాలన్నా మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గుంటూరు మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తెలిపారు. మండలంలోని పెదనెమలిపురి గ్రామ సచివాలయాల 1,2 పరిధిలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామ సచివాలయాల 1,2 పరిధిలో సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సునీతశ్రీనివాసరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్, పెద నెమలిపురి, దేవరంపాడు సర్పంచ్‌లు వెంకాయమ్మశ్రీనివాసరావు, దీనమ్మకోటేశ్వరరావు, ఎంపీటీసీ కందులూరి నాగేశ్వరరావు, నకరికంటి మస్తాన్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, దేవరంపాడు దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ బత్తుల గోవిందరాజులు, సర్పంచ్ అంచుల రామాంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జగనన్నే కావాలి

సత్తెనపల్లి: రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావాలని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 9,10 వార్డులకు సంబంధించి 6వ సచివాలయంలో మంగళవారం అట్టహాసంగా నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అన్నింటినీ అవినీతికి తావు లేకుండా అమలు చేశారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో 6వ సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం కలిపి రూ.20,34,35,832 లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలను ఓట్ల కోసమే వాడుకునేవారన్నారు. ముందుగా నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం అదే వార్డులో బస చేసేందుకు ఉపక్రమించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, 9, 10 వార్డుల కౌన్సిలర్లు చుక్కా శాంతి శ్రీ సాగరిక, పెద్దింటి గోవిందమ్మ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పార్టీ నాయకులు మోషే, వెంకటేశ్వర్లు, ఆనంద్, స్వాతి, వెంకట్రావు, ప్రసాద్, కార్యకర్తలు, మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం జగనన్నే కావాలి

సత్తెనపల్లి: రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తు కోసం కావాలని వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండలం కట్టమూరులో మంగళవారం అట్టహాసంగా నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని నిరూపించారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంస్కరణల ఫలాలు భవిష్యత్తులో ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమ రావు మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ముందుగా నాలుగున్నరఏళ్ళల్లో కట్టమూరు గ్రామానికి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేశారు. మండల నాయకుడు సంకటి శ్యాంసన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలక జైపాల్, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ బొంతు వెంకటరెడ్డి, సర్పంచ్ దార్ల సంధ్య, ఎంపీటీసీ బొగ్గవరపు గోపయ్య, పార్టీ నాయకులు కొండలు, దావీదు, రోశయ్య, పృధ్వీరాజ్, హనుమంతరావు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.



దమ్మాలపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు సూరిబాబు



పెదనెమలిపురి సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మిర్చియార్డు చైర్మన్, నాయకులు



కట్టమూరులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించిన విజయభాస్కరరెడ్డి, నాయకులు

మంచి జరగాలంటే సీఎం వైఎస్ జగన్ రావాలి

పెదకూరపాడు: మంచి జరగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్ ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలుసుపాడు సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రతి ఒక్కరూ బేరీజు వేసుకోవాలన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ సీఎం జగన్ రావాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌షరీఫ్, బలుసుపాడు గ్రామ నాయకులు బి.హనుమంతరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఏపీని ప్రథమ స్థానంలో నిలిపిన జగనే కావాలి

- గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ
- లక్కరాజుగార్లపాడులో ఇంటింటి పర్యటన



లక్కరాజుగార్లపాడులో కరపత్రం అందిస్తున్న నిమ్మకాయల, నాయకులు

సత్తెనపల్లి: దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ఏపీని దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి అవసరమని గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి బస చేసిన ఆయన మంగళవారం ఉదయం ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో గ్రామంలో కోట్లాది రూపాయలతో శాశ్వతమైన అభివృద్ధి పనులతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయన్నారు. సంక్షేమ పథకాలకు ఎవరైనా ఇంకా అర్హులు ఉంటే వారిని గుర్తించి వారికి కూడా పథకాలు అందజేస్తామని చెప్పారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలంతా జగన్‌మోహన్ రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలన్నారు. మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించి 'మా నమ్మకం నువ్వే జగన్' కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, పార్టీ నాయకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య, గోపిదేశి శివయ్య, జొన్నలగడ్డ మౌనికా సాగర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఏపీకి సీఎంగా జగనే కావాలన్నది ప్రజల కోరిక



నర్సింగపాడులో సంక్షేమ, అభివృద్ధి ఫథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి

నకరికల్లు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే అన్న ప్రశ్నకు ప్రజలే జవాబు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగపాడులో డీబీటీ ద్వారా రూ.15,41,89,232, నాన్ డీబీటీ ద్వారా రూ.3,97,99,923 వెచ్చించారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ సంగు రామకోటమ్మ, సంగు శివారెడ్డి, ఉపసర్పంచ్ రొండా రామ్మోహన్‌రెడ్డి, మద్దం సురేష్, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి

మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి



మాట్లాడుతున్న కమిషనర్ షమ్మి, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ సురేష్, చీఫ్ కోచ్

సత్తెనపల్లి: ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వార్డ్ సెక్రటరీలు, పంచాయతీ కార్యదర్శులు, పీడీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27 నుంచి క్రీడాకారులు, విజిటర్స్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం ఐదు స్థాయిల్లో పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలు మహిళలు, పురుషులకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

అపోహలు వద్దు అభివృద్ధికే కుల గణన ....

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణనకు సహకరించొద్దని, సంక్షేమ పథకాలు నిలిపివేస్తారనే అపోహలను కొందరు సృష్టిస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మవద్దని మున్సిపల్ కమిషనర్, మాస్టర్ ట్రైనర్ కొలిమి షమ్మి అన్నారు. కులగణనతో రాష్ట్రంలోని అన్ని కులాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. దశాబ్దాలుగా కులగణన చేయాలని బీసీ కులాల వారు డిమాండ్ చేస్తున్న క్రమంలో కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయా వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. ఈ నెల 27 నుంచి కులగణన ప్రారంభమవుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్ సురేష్, చీఫ్ పీడీ శ్రీరాంరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, పంచాయతీ కార్యదర్శులు, పీడీలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాపై అవగాహన సదస్సు

పెదకూరపాడు: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను అభివృద్ధి పరచడం, యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు పాఠశాల హెచ్‌ఎం రమణారావు, 75 త్యాళ్లూరు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, గారపాడు పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నలందాలో ఉచిత డయాబెటీస్ ఆరోగ్య పరీక్ష శిబిరం



నలందాలో ఉచిత డయాబెటీస్ పరీక్షలు చేస్తున్న కొనాక్ డయాగ్నొస్టిక్స్ సిబ్బంది

సత్తెనపల్లి: మీ ఆరోగ్యం కోసం ఒక రోజు కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండలం కంటేపూడి సమీపంలోని నలంద గ్రూప్ విద్యాసంస్థల నందు మంగళవారం కొనాక్ డయాగ్నొస్టిక్స్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. జనరల్ హెల్త్ ప్యాకేజీ కింద 31 పరీక్షలు, పూర్తి హెల్త్ ప్యాకేజీ కింద 53 పరీక్షలు 40 శాతం తక్కువతో చేస్తామని ప్రకటించారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, డిప్లమా కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడీలు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు. కళాశాలలో డయాబెటిస్ ఉచిత పరీక్షలకు అవకాశం కల్పించిన విద్యా సంస్థల ఫౌండర్ చైర్మన్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆరిమండ వరప్రసాద్ రెడ్డి, ఫౌండర్ సెక్రటరీ డాక్టర్ ఆరిమండ విజయశారదారెడ్డికి కొనాక్ డయాగ్నొస్టిక్స్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలపై ర్యాలీ

డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు ఆటల పోటీల నిర్వహణ

క్రోసూరు: రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో యువకులను ప్రోత్సహించేందుకు డిసెంబర్ 15 నుంచి జనవరి 26 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రోసూరు జెడ్పీ పాఠశాల పీడీ శ్రీధర్ మంగళవారం తెలిపారు. క్రీడా పోటీలు ప్రజలకు తెలియపరిచి చైతన్య పరిచేందుకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వాలీబాల్, కబాడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర పరిధిలో నిర్వహిస్తుందని పీడీ తెలిపారు. ఆయా గ్రామ వలంటీర్లు ఇంటింటికీ వచ్చి పోటీల్లో పాల్గొనే వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటారనన్నారు. 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల యువతీయువకులందరూ పాల్గొనవచ్చునన్నారు. నియోజకవర్గ, జిల్లా స్థాయి విజేతలకు ప్రోత్సాహక నగదు బహుమతులుంటాయన్నారు. రాష్ట్రస్థాయి విజేతలకు రూ.5 లక్షలు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి రూ.3 లక్షలు, తృతీయ బహుమతి రూ.2లక్షలు అందిస్తారని తెలిపారు. ఎంపీడీవో బి.మహేష్, ఎంఈవో ఏకుల ప్రసాదరావు, ఎంఈవో 2 గణేష్, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

జీడీసీసీ బ్యాంకు సేవలకు అంతరాయం

అమరావతి: ది గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అమరావతి బ్రాంచిని నూతన భవనంలోకి మార్పు చేస్తున్నందు వల్ల రెండు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగుతుందని బ్రాంచి మేనేజర్ టి.సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గంటలమ్మ చెట్టు సమీపంలో ఉన్న బ్రాంచి కార్యాలయాన్ని డోర్ నెంబర్ 6–20 శ్రీ చైతన్య స్కూల్ పక్కన శ్రీనివాస థియేటర్ రోడ్డుకు మారుస్తున్నామని తెలిపారు. బ్యాంకు వినియోగదారులు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. 24వ తేదీ బ్యాంకు సేవలు యథావిధిగా అందిస్తామని తెలిపారు.

26న ఏజీకేఎంలో కార్తీక వన సమారాధన

సత్తెనపల్లి: పట్టణంలోని అన్నం గురవమ్మ కృష్ణమూర్తి డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 26న వెన్నా వారి వన సమారాధన జరుగుతుందని కమిటీ నిర్వాహకుడు వెన్నా అంజిరెడ్డి మంగళవారం తెలిపారు. కార్తీక వన సమారాధనకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వెన్నా సోదర, సోదరీమణులు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు.

బాలల హక్కులపై అవగాహన



సత్తెనపల్లి: బాలల ఉజ్వల భవిష్యత్‌కు విద్యే మార్గమని న్యాయవాది బీఎల్ కోటేశ్వరరావు అన్నారు. మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డీ నాగ వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార కమిటీ, కార్మిక శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా మంగళవారం 5,6 వార్డుల ప్రజలకు ఆరో వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా బాలల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.అన్నపూర్ణ, పారా లీగల్ వలంటీర్లు షేక్ సుభాని, ఖాజావలి, ముబారక్, కార్మిక శాఖ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, సచివాలయ మహిళా పోలీసు షేక్ మస్తాన్ బీ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నకరికల్లు: పేకాటస్థావరంపై దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఏ బాలకృష్ణ మంగళవారం తెలిపారు. నకరికల్లు శివారు ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.3,750 సీజ్ చేశామన్నారు.